మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
JAYASREE SUPERMARKET
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ ( గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 09 శనివారం సంపుటి : 27 సంచిక : 270

## ఎలుగుబంటి దాడి బాధితుని మెరుగైన వైద్యం అందించండి

- మంత్రి సురేష్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:ఎలుగుబంటి దాడిలో గాయపడిన చెవుల వెంకటేశం కు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆది మూలపు సురేష్ ఆదేశించారు. ఇష్టకామేశ్వరి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచర్ వెంకటేశం పై ఎలుగు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.

2లో

## ఎన్నికల వ్యూహాలపై కందుల



అగ్ని న్యూస్,పొదిలి: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలి మండలంలోని ఏలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో బేటి అయ్యారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో అనుసరించ వలసిన వ్యూహాలపై నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, వెలిగండ్ల గ్రామ తెలుగుదేశం నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసుల్లో నిందితులకు తగిన శిక్షలు పడేలా చర్యలు

- జిల్లా ఎస్పీ మలిక గర్గ్




అగ్ని న్యూస్, ఒంగోలు: పెండింగ్ ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనీ, పోక్సో, రేప్ తదితరక్రైమ్ ఎగనెస్ట్ వుమన్ కేసుల్లో నిర్ణీత సమయంలో విచారణ పూర్తిచేసి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు. ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు,డీఎస్పీ స్థాయి అధికారి ఇన్వెస్టిగేషన్ చేసే మహిళా సంబంధిత కేసులు, క్రైమ్ ఎగనెస్ట్ వుమన్, రేప్, పోక్సో, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు, ఇతర కేసులపై శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఒంగోలు డీఎస్పీతో,ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ పి మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదు చేసిన కేసులను ఎస్పీ సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు, పురోగతి, ముద్దాయిల అరెస్ట్, చార్జిషీటు దాఖలు చేసే విషయాలలో తగిన సూచనలు, మార్గదర్శకాలు తెలియజేసారు. వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసుల పెండింగ్ కు గల కారణాలను డిఎస్పీ ని ఆరా తీసి పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

2లో

## మరింత మంచి చేయడానికి మరోసారి జగన్

- మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల



3లో

### ఎలుగుబంటి దాడి బాధితుని మెరుగైన వైద్యం అందించండి

మెరుగైన వైద్యం కోసం అతనిని అటవీశాఖ అధికారులు హైదరాబాద్ తరలించారు. అపోలో వైద్యాశాలలో శుక్ర వారం శస్త్ర చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సురేష్ అక్కడ ఉన్న బీట్ ఆఫీసర్ మదన్ తో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు.అతనికి మెరుగైన వైద్యం అందించాలని, ఇతర ఏదైనా సహాయం అందించాలన్నా, ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అన్ని విధాలా సహాయ పడతామని మంత్రి సురేష్ చెప్పారు.

### ఎస్సీ,ఎస్టీ కేసుల్లో నిందితులకు తగిన శిక్షలు పడేలా చర్యలు

ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన వెంటనే సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, సమగ్ర దర్యాప్తు చేపట్టి సరైన సాక్ష్యాధారాలతో నిందితులను అరెస్ట్ చేయాలని, సంబంధిత ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, డాక్యుమెంట్స్ త్వరితగతిన తెప్పించి నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని, నిందితులకు సరైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, మరోవైపు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడడంతో పాటు చట్ట ప్రకారం వారికి రావలసిన పరిహారం వీలైనంత తొందరగాఅందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.
అలాగే డిఎస్పీ స్థాయి అధికారి ప్రత్యేక దర్యాప్తు చేస్తున్న రేప్ పోక్సో, క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్, చీటింగ్, భౌతిక దాడులు, రోడ్డు యాక్సిడెంట్లు, ఇతర కేసులను కూడా సమీక్షించి తగిన సూచనలు, సలహాలు జారీ చేసారు. ఆయా కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని,సమగ్ర దర్యాప్తుతో ఆధారాలు సక్రమంగా, శాస్త్రీయపద్ధతులలో సేకరించాలని, సంబంధిత ఆర్ ఎఫ్ ఎస్ ఎల్, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించి నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పెండింగ్ ఎన్ బి డబ్ల్యును త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, డి సి ఆర్ బి ఎస్ ఐ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యస్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# దివ్యాంగ చిన్నారులకు భోజనం పంపిణీ




అగ్ని న్యూస్, పొదిలి: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి బ్రాంచ్ కార్యదర్శి తానికొండ వెంకట్రావు కుమార్తె డాక్టర్ యామిని సుమ అల్లుడు లోకేష్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా భవిత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు భోజనం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి మావిళ్ళపల్లి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదిలి మండలం లో ఏ శుభ కార్యమైనా ప్రత్యేక అవసరాలు కలిగిన ఈ చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా అభినందనీయం అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న మానవత సంస్థ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారులకు ఒక వాటర్ బాటిల్,స్టీల్ బాక్స్, పెన్నులు, పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. భవిత పాఠశాల సిబ్బంది చేస్తున్న సేవలను అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు సానికోమ్ము శ్రీనివాసరెడ్డి,కల్లం సుబ్బారెడ్డి,కే యల్లమంద రెడ్డి, జి శ్రీను, యలమంద,వేంకటేశ్వర రెడ్డి, సామంతపూడి నాగేశ్వరరావు,బండి అశోక్,షేక్ రసూల్,బాజీ కరిముల్లా, మహేష్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పోయిన రైతులకు పరిహారం అందజేయాలని బిజెపి నిరసన



అగ్ని న్యూస్, మార్కాపురం: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని అసెంబ్లీ కన్వీనర్ కృష్ణారావు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా దనాన్ని ఆడుకుందాం ఆంధ్ర అంటూ, రైతులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రస్తుతం మంత్రివర్యులు మాజీ జబర్దస్త్ రోజా, ఎన్నాళ్ళ గుర్తొచ్చావే వాన అంటూ చిందులు వేస్తూ, తనకిచ్చిన మంత్రి పదవిని అభాసుపాలు చేస్తూ, రైతుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సబబు కాదని వారు తెలిపారు. మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలియజేసి, వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకట రమణారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ, అసెంబ్లీ కో కన్వీనర్ దేవి శెట్టి శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు మద్దెల లక్ష్మి,, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియ, బి నాగేశ్వరావు, కరీం బాషా లు ఉన్నారు.

## మరింత మంచి చేయడానికి మరోసారి జగన్

అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వై సి పి అధికారంలోకి రావాలనీ మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల తెలిపారు. 15వ సచివాలయం పరిధిలోని 26 వ వార్డ్ లో నిర్వహించిన ఏ పి కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమములో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్, పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్ ,వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, డి ఈ సుభాని, వార్డ్ అధ్యక్షులు హనుమంతరావు, ఇంఛార్జి బొగ్గరపు హరి ,జే సి యస్ కన్వీనర్ రవి చంద్ర, సుధాకర్, శేషగిరి,ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ ,వైస్ చైర్మన్లు, ముఖ్యనాయకులు,ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయసేకరణ చేశారు. ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## పేదల ఆకలి తీరుస్తున్న

### లాల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- తహసిల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వెంకట సైదులు




అగ్ని న్యూస్,పొదిలి: పేదల ఆకలి తీరుస్తున్న లాల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని తహసిల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వెంకట సైదులు లు పేర్కొన్నారు. స్థానిక చిన్న బస్టాండ్ లోని మసీదు వద్ద 1136 రోజులు సందర్భంగా లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈఅన్నదాన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తాసిల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వెంకట సైదులులను లాల్ ఫౌండేషన్ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లాల్ ఫౌండేషన్ చైర్మన్ ఎంపి ఆఖీబ్ అహ్మద్, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కె.వి రమణారెడ్డి, ఆవులూరి ఎలమంద, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, షేక్ జిలాని, పంచాయతీ జిలాని, ఖాసిం తదితరులు పాల్గొన్నారు

# గూడూరి... మెట్టు ..! ఇద్దరూ ఇద్దరే...!



- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వార్ వన్ సైడ్ అంటున్న... టిడిపి క్యాడర్...
- ఎరిక్షన్ బాబు పుట్టినరోజు వేడుకలలో కదం తొక్కిన .. తెలుగు తమ్ముళ్లు..





అగ్ని న్యూస్, పెద్దారవీడు: నాయకుడంటే కార్యకర్తకు ఎంతటి కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇవ్వగల సత్తా ఉన్నవాడే నాయకుడు అవుతారు. గూడూరి ఎరిక్షన్ బాబు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన నాడు టిడిపి క్యాడర్ లో కొంత నిరాశ ఉండేది. యర్రగొండపాలెం నియోజకవర్గము వైసిపికి కంచుకోట అని చెప్పవచ్చును. వైసిపి ఆవిర్భావం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులే గెలుస్తూ వస్తున్నారు. కానీ గూడూరి ఎరిక్షన్ బాబు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పార్టీ అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేశారు. అంతేకాకుండా సాక్షాత్తు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నే జిల్లాలో మొట్టమొదటి టిడిపి అభ్యర్థిగా ఎర్రగొండపాలెం కి గూడూరి ఎరిక్షన్ బాబుని ప్రకటించారంటే ఆయన మీద చంద్రబాబు నాయుడుకి ఉన్న నమ్మకం అని చెప్పవచ్చును. అలాగే నియోజకవర్గంలో పెద్దారవీడు మండలం విషయానికొస్తే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థికి 5 వేల పై చిలుకు మెజార్టీ వస్తున్న తరుణంలో టిడిపి మండల కన్వీనర్ గా దేవరాజు గట్టు సర్పంచ్ మెట్టు శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత టిడిపి క్యాడర్ లో జోష్ నింపారు. గతంలో మండలంలో టిడిపి బ్యానర్ కట్టాలంటే సంకోచించే కార్యకర్తలకు భరోసా ఇచ్చి గ్రామ, గ్రామాన టిడిపి బ్యానర్లు కట్టించి టిడిపి క్యాడర్ ను బలోపేతం చేశారు. అంతేకాకుండా తన సొంత నిధులతో గ్రామంలో, మండలంలో ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా తన వంతు సాయం అందిస్తూ అందరి మన్ననలు పొందారు. నియోజకవర్గంలో గూడూరు ఎరిక్షన్ బాబు, మండలంలో మెట్టు శ్రీనివాసరెడ్డి వీరిద్దరి కాంబినేషన్లో తెలుగు తమ్ముళ్లకు మనోధైర్యాన్ని అందించి పార్టీ విజయానికి దోహద పడుతున్నారు. ఓటమి ఎరుగని ఎరిక్షన్ బాబు అందర్నీ కలుపుకొని పోతూ ముందుకు సాగుతున్న నాయకుడు.., పుట్టినరోజు సందర్భంగా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కన్వీనర్ మెట్టు శ్రీనివాసులు రెడ్డి సారథ్యంలో గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టినరోజు వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ మెట్టు పూలమాలలు, శాలువాలు వేసి తమ నాయకుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎర్రగొండపాలెం కు కాబోయే ఎమ్మెల్యే ఎరిక్షన్ బాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మెట్టు కుటుంబం దాతృత్వం వెలకట్టలేనిది

మెట్టు శ్రీనివాసులు రెడ్డి తండ్రి మాజీ సర్పంచ్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి 5 వ సంవత్సరీకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత సర్పంచ్ ఎన్నికలలో పిచ్చికునట్టల సామాజిక వర్గానికి ఇచ్చిన మాట ప్రకారం మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, తన తండ్రి మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తల్లి మెట్టు ఆదిలక్ష్మమ్మ, భార్య సర్పంచ్ లక్ష్మీదేవి చేతుల మీదుగా లక్షల్లో విలువచేసే తన సొంత స్థలాన్ని 20 కుటుంబాలకుఉచితంగా పట్టాలు పంపిణీ చేసి తన దాతృత్వం చాటుకున్నారు. అంతేకాకుండా గ్రామంలో తన సారధ్యంలో సూర్య భగవానుడు గుడి కట్టించి పతి సంవత్సరం తమ కుటుంబం తరఫున ఉత్సవాలు నిర్వహిస్తారు. బడి పిల్లలకు నీళ్లు ఇబ్బంది అయితే సొంత నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టరు.ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేసి తిరుగులేని నాయకుడిగా చలామణి అవుతున్నారు. ఈ సందర్భంగాఎరిక్షన్ బాబు మాట్లాడుతూఎన్ని అడ్డంకులు వచ్చినా పార్టీ క్యాడర్ కి నా సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని, అలాగే మా అధినేత నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, మీరందరూ కలిసి ఈ నాలుగు నెలలు కష్టపడితే,ఐదు సంవత్సరాలుమనం స్వేచ్ఛగా ఉండొచ్చని అన్నారు.పార్టీ మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గొట్టం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సారవ్రత్రిక ఎన్నికల్లో టిడిపి క్యాడర్ అంతా మూకుమ్మడిగాపనిచేసి ఎట్టి పరిస్థితుల్లో టిడిపి జెండాను ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎగరేస్తామని, అలాగే గూడూరిఎరిక్షన్ బాబును ఎమ్మెల్యేగా చేసి చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇస్తామని ప్రతినపూనారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మండల మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి,జడ్డ రవి, గుమ్మా గంగరాజు, దేవరాజు గట్టు ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి ,వెన్నబోడి రెడ్డి,గుండంచర్ల సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి,బోయలపల్లె సర్పంచి వెంకట కోటయ్య నక్క శ్రీనివాస్,మూడమంచు కొండ గురువయ్యదొడ్డ శేషాద్రి, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, పాముల పోలురాజు, ఏరువా పాపిరెడ్డి, మాండ్ల కాశి రావు, దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వెన్న మల్లారెడ్డి, దుద్దేల అంకిరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, రాగొర్ల ఈశ్వర్ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని మద్దలకట్ట రైతు భరోసా కేంద్రం పరిధిలోని ఈ మధ్య కురిసిన అకాల వర్షాలకు నేలకు పడిపోయినా పంటలను శుక్రవారంసహాయ సంచాలకులు రమాదేవి,కృషి విజ్ఞాన కేంద్రం దర్శి నుండి ఇద్దరు శాస్త్రవేత్తలు,మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ లు సందర్శించారు. ఈ గ్రామంలోని పొగాకు, కంది, మినుముశనగ వంటి పంటలను సందర్శించి ఈ అకాల వర్షాలకు,అధిక తేమ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎటువంటి మందులు స్ప్రే చేయాలి అని రైతులకు సూచనలు సలహాలు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు సి హెచ్ రమాదేవి మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి, కే వి కే శాస్త్రవేత్తలు డాక్టర్ ఉషా,డా జాహ్నవి వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

## మొబైల్ ను అప్పగించిన అర్థవీడు ఎస్ఐ





అగ్ని న్యూస్, కంభం:అర్ధవీడు మండలం లోని వీరభద్రాపురం గ్రామానికి చెందిన అటూకుర రమణమ్మ తమ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నారు. ఈ విషయమును అర్ధవీడు పోలీస్ స్టేషన్ నందు తెలుపగా అర్ధవీడు ఎస్సై వి. నాగ మల్లేశ్వర రావు, కానిస్టేబుల్ బాషా లు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను రికవరీ చేసి శుక్రవారం బాధితురాలికి అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి అప్పగించడంతో ఎస్సై వి. నాగమల్లేశ్వర రావు కిబాధితురాలు అటూకురరమణమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అట్టహాసంగా ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి ఉద్యోగ విరమణ వేడుకలు

అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రకాశం జిల్లా ఐసిడిఎస్ పిడి యార్లగడ్డ ధనలక్ష్మి ఉద్యోగ విరమణ వేడుకలు శుక్రవారం పట్టణంలోని అగ్ని కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ రిపోర్టర్ ఆర్వి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి మార్కాపురం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్,






ఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస శాస్త్రి, పొదిలి, మార్కాపురం సిడిపివోలు, పలువురు విశ్రాంత సిడిపివోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీకి మారు పేరుగా నిలిచిన ధనలక్ష్మి విఆర్ తీసుకోవడం బాధగా ఉందన్నారు. ఆమె శేష జీవితం సుఖ, సంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు ఆత్మీయులు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, అర్బన్,గ్రామీణ ఐసిడిఎస్ కార్యకర్తలు, ధనలక్ష్మి కుటుంబీకులు మిత్రులు పాల్గొన్నారు.


































# అట్టహాసంగా ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి

# ఉద్యోగ విరమణ వేడుకలు









Cell:9052053003
RR MAN POWERS
Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.
Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt)
A.P - 523316)
www.kamalaeducation.org




**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :** అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)